శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులో లారీ బోల్తా ..డ్రైవర్ మృతి




**రాపూరు, ఆగస్టు27ప్రభాతవార్త** రాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులో లారీ ఆదుపుతప్పి లోయలో పడ్డ సంఘటనలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. ఇందుకు సంబందించి రాపూరు ఎఎస్ఐ వెంకటేశ్వర రావు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అన్నమయ్య జిల్లా రాజంపేట నుండి 25 టన్నుల ధాన్యం లోడుతో నెల్లూరు వస్తున్న లారీ ఆదివారం తెల్లవారుజామున నెల్లూరు జిల్లాసరిహద్దులలోని 10 వ కిలోమీటర్ వద్ద ఆదుపు తప్పి లోయలో పడి పోయింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ శ్రీను(32), క్యాబిన్‌లో ఇరుక్కోని అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ క్లీనర్ వెర్రి స్వామికి గాయలు అయ్యాయి. క్లీనర్ ఫిర్యదు మేరకుసంఘటనా స్థలానికి రాపూరు సిఐ సుబ్రమణ్యం, కండలేరు ఎస్ఐ పత్తిపాటి అనుషాలు చేరుకోని సంఘటనా స్థలాన్నిపరిశీలించి క్యాబిన్‌లో ఇరుక్కోన్న డ్రైవర్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ వెంకటేశ్వర రావు తెలిపారు.

## జవాబుదారీతనంగా ఉంటా



**నెల్లూరు ఆగస్టు 27, ప్రభాతవార్త-వైద్యం** నేను ఎమ్మెల్యేగా ఉన్నన్నినాళ్ళు మీ కోసం జవాబుదారీతనంగా పనిచేస్తుంటానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ నియోజ కవర్గంలోని 30వ డివిజన్ చాణిక్యపురిలో షేక్ మస్తాన్ ఆయన స్నేహితులు కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నా మురికిగుంటలో దిగి నిరసన చేసి మీ అందరి సహకారంతో ఆ వంతెనను తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నెల్లూరు ఏఎంసి చైర్మన్ కూకటి హరిబాబుయాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం రఘు, కనపర్తి గంగాధర్, శ్రీనివాసులురెడ్డి, షంషుద్దీన్, ఖాదర్‌భాషా, విగ్నేష్, రామ్‌లక్ష్మణ్, పి మస్తాన్‌నాయుడు, సత్తాజ్, కమాలుద్దీన్, మమతారెడ్డి, అబిదాసుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మతల్లి పొంగళ్ళు



**వింజమూరు, ఆగస్ట్27, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో గ్రామదేవత పోలేరమ్మతల్లి పాలపొంగళ్ళు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని భక్తులందరూ అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్ళే నైవేద్యం ఇంటి దగ్గరే తయారుచేసుకొని భాజాభజంత్రీలు, బాణా,సంచా, తప్పెట్ల మోతల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో చెరువుగట్టున వేంచేసియున్న అమ్మవారి ఆలయానికి భక్తులు బయలుదేరారు. ఆలయాన్ని చేరుకొని ముందుగా ఏర్పాటు చేసుకున్న పొయ్యిలపై అమ్మవారి నైవేథ్యాన్ని తయారుచేసి అమ్మవారికి సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమాలను చల్లా కుటుంబీకులు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసులుయాదవ్, చల్లా మాల్యాద్రి యాదవ్, చల్లా యానాదయ్య యాదవ్ లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ అమ్మవారికి పొంగళ్ళు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉలవపాడు, ఆగస్టు27, ప్రభాతవార్త** మండలంలోని చాకిచెర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2008-2009 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆవుల రమేష్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆదేవిధంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో చదివి ప్రయోజకులైనందుకు భవిష్యత్తులో ఈ పాఠశాలకు మా వంతు సహాయం అందజేస్తా మని పూర్వపు విద్యార్థులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పూర్వపు విద్యార్థి సుదర్శన్, ప్రవీణ్ ఎంతో బాధ్యతగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మిత్రులందరూ అభినందించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి తమ శిష్యులను ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు.

## కోవూరు ఎస్సైను అభినందించిన జెడ్పీటీసీ



**(కోవూరు , ఆగస్టు27 ప్రభాతవార్త :** కోవూరు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్ గౌడ్ ను ఆదివారం కోవూరు జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారిలు కలిసి శాలువా, బొకేతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సీహెచ్ పద్మ, సీహెచ్ సుధాకర్, పడుగుపాడు సచివాలయ కన్వీనర్ ఖాజావలి, రాజశేఖర్, బాల వీరయ్య, తులసీ కృష్ణ, ఆరిఫ్, తదితరులు ఉన్నారు.

## జనహిత వాత్సల్యసేవ సంస్థకు ఐదు లక్షల చెక్కును అందించిన వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు సిటీ, ఆగస్టు 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభార్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు జనహిత వాత్సల్య సేవ సంస్థకు రూ.5లక్షలు డొనేషన్ అందించారు. నెల్లూరులోని ఎంపీ నివాసంలో సంస్థ కార్యదర్శి జీవీ సాంబశివరావు ఈ మొత్తం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 35 ఏళ్లుగా వాత్సల్య సేవా సంస్థకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదలకు, ముఖ్యంగా దళితులను జనహిత వాత్సల్య సేవా సంస్థ అక్కున చేర్చుకుందని తెలిపారు. దళిత విద్యార్థులకు వాత్సల్య విద్యా సంస్థ ద్వారా ఉచిత విద్యను అందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సంస్థ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేవలం ఆర్థిక సహాయం చేయడంతో పాటు వారి బాగోగులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. మంచి నీటి సదుపాయం వంటి ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులను సంస్థ కార్యదర్శి సాంబశివరావు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.



## రూ. 60లక్ష లతో అభివృద్ధినులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



కావలిరూరల్, ఆగస్ట్27, ప్రభాతవార్తఃకావలి మున్సిపాలిటి పరిధిలోని 3,4 వార్డులలో ఆదివారం 60లక్షల రూపాయల విలువగల సి.సిరోడ్లు, డ్రైన్లకు కావలి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కావలిని కనకపట్నంగా మరుతుందన్నారు. 2014లో 600ల హామీలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ ఒక్కటి నెరవేర్చలేదని 2019లో ప్రజలకిచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన గొప్ప ముఖ్యమంత్రి మన జగన్‌మోహన్‌రెడ్డని కొనియా డా రు. 2019లో ప్రజల ఆశీస్సులతో 151సీట్లు గెలవడం జరిగిందని 2024లో 175సీట్లు మావేనని తెలియ జేశారు. గడప, గడపకు మనప్రభుత్వం కార్యక్రమం పూర్తయినవెంటనే ఈవార్డులకు నిదులు మంజూరుచేయడం జరిగిం దన్నారు ఈనిధులతో నూతన డ్రైనేజి, సి. సిరోడ్లు నిర్మించేందుకు అవకాశం అభించింద న్నారు. కావలి సమీపంలోని రామా యపట్నం పోర్టు పనులు వేగవంతంగ జరుగుతున్నా యని దీంతో కావలిలో మరింత అభివృద్ది జరిగే అవకాశం వుందన్నారు. ఈపోర్టుకు సమీపంలో వుండేపట్టణం కావలి కావడం ఎంతో సంతోషదాయకమన్నారు. పోర్టు పనులు పూర్తయితో భ్రహ్మంగారు చెప్పినట్లు కావలి దశ తిరుగుతుందని ఉద్యోగ అవకాశాలు మరింత పెరుగతాయని ఆయన తెలిపారు. గత టి.డి.పి ప్రభుత్వం పోర్టు ఊసేఎత్తిన పాపాన పోలేదన్నారు. జగనన్న అధికారంలోకి రాగానే రామాయపట్నం పోర్టు జువ్వలదిన్నే ఫిషింగ్ హార్బర్‌లకు మొదటప్రాదాన్యతయిచ్చి పనులను వేగవంతం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మన్సినల్ కమీషనర్ కిరణ్, వై.సి.పి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జనిగర్ల మహేంద్రయాదవ్, గందం ప్రసన్నాం జనేయులు, కనమర్లపూడి వెంకటనారా యణ, కనపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, పొనుగోటి అనూరాధ, మండల కృష్ణారావు, దామిశెట్టి సుధీర్‌నాయుడు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే ధ్యేయంగా కాపు సంక్షేమం పాటుపడాలి



**కలువాయి, ఆగష్టు 27, ప్రభాతవార్త** రాజ్యాధికారమే ధ్యేయంగా కాపు సంక్షేమ సంఘం నాయకులు పాటుపడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు. కలువాయిలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆదివారం కాపు సంక్షేమసేన, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని పలు మండలాల నుంచి కాపు సంక్షేమ నాయకులు, జనసేన మండల అధ్యక్షులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోవు రోజుల్లో ప్రతి ఒక్కరూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ ఆదరించి రాజకీయ యుద్దంలో ఓటు అనే బాణంతో ముందుకు పోవాలని ఈ సందర్భంగా కాపు సంక్షేమ నాయకులు తెలియజేశారు. రోజుకు రెండు కోట్ల రూపాయలు సంపాదనను పవన్ కళ్యాణ్ వదులుకొని ప్రజాసేవ కోసం ప్రజలతో మమేకమై ఆయన చేస్తున్న ఈ యుద్ధానికి అందరి చేయూతనివ్వాలని, రాబోవు రోజుల్లో జనసేన పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం కాపు సంక్షేమ సేన వెంకటగిరి నియోజకవర్గానికి అధ్యక్షులుగా సుసర్ల శ్రీహరిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీహరిని ఘనంగా సత్కరించారు. అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రియామెంబర్ షిప్ కిట్లు పంపిణీ చేశారు. ముందుగా గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి ఆలయంలో జనసేన నాయకులు, కాపు సంఘం నాయకులు పూజలు నిర్వహించి ర్యాలీగా సభా వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ శాఖ నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ బెల్లపు వెంకట శివమాధవ్, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొగ్గేపల్లి సురేష్, కాపు సంక్షేమ సేన ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులుయర్రంరెడ్డి మస్తాన్ రాయల్, పార్టీ మండల అధ్యక్షులు చరణ్‌కొండ మనోహర్, రాజేష్, పువ్వాడి నరేష్, రామకిషోర్, శ్రీధర్, ప్రవళిక, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న విజయభేరి కార్యక్రమం

**కందుకూరు, ఆగస్టు27, ప్రభాతవార్త** ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 30నుండి విజయభేరి కార్యక్రమం సీఎం నిర్వహించినట్లు నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శి మూలం రమేష్ చెప్పారు. కందుకూరు సుందరయ్య భవన్‌లో ఆదివారం సమరభేరి పోస్టర్ను సిపిఎం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యతో పాటు ప్రజలకు భారంగా మారిని కరెంటు చార్జీలు తగ్గించాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని అధిక ధరలు అరికట్టాలని కోరుతూ ఈ నెల 30నుంచి 31వ తేదీ వరకు ప్రజల నుండి సంతకాలు సేకరించడం జరుగుతుందన్నారు. 1,2 తేదీల్లో సచివాలయాల్లో వినితిపత్రాలు ఇవ్వాలని సిపిఎం నిర్ణయించిందన్నారు. 4వ తేదీన మండల కేంద్రాల్లో ధర్నాలు చేయడం జరుగుతుంద న్నారు.

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని నిత్యవసర సరుకులను రేషన్‌షాపుల ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ రూపాలలో కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తిరిగి సిపిఎం కార్యచరణ ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రమేష్ కొదాడ సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అజయ్, సిపిఎం నాయకులు గౌస్, ఎస్‌కె మన్మధ, సుల్తానా, పద్మ, మల్లికా పాల్గొన్నారు.



## ఖాదర్‌పూర్‌లో గ్రామదేవత పోలేరమ్మ, అంకాలమ్మ పొంగళ్ళు

మర్రిపాడు, ఆగస్ట్27, ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలోని ఖాదంపూర్ గ్రామంలో ని గ్రామ దేవతలు శ్రీపోలేరమ్మ తల్లి, అంకాలమ్మ తల్లికి ఆదివారం గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేధ్యం సమర్పించారు. శ్రావణమాసం మొదలైన మాసంలో ఖాదర్‌పూర్ గ్రామదేవతలు పోలేరమ్మ, అంకాలమ్మ, సీతాలమ్మ తల్లులకు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా తమతమ ఇళ్ళ నుండి పొంగళ్ళు తీసుకు వచ్చి అమ్మవారి సమక్షంలో పొంగించి అమ్మవారికి నైవేధ్యం సమర్పించి గ్రామంలోని పాడిపంటలు, పశుసంపద కలకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో గ్రామం కళకళలాడాలని , సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మంచి దిగుబడులు వచ్చే దిశగా గ్రామ దేవత కరుణించాలని కోరుకున్నారు. బ్రతుకుదెరువుకోసం బటయ దేశాలకు వలసలు వెళ్ళిన వారు కూడా ఈ పొంగళ్ళకుఎ తమ స్వగ్రామానికి వచ్చి బంధు మిత్రులతో ఆనందోత్సాహాల వాతావరణంలో శనివారం భజన కార్యక్రమాలను మొదలుకొని సీతారాముల విగ్రహాల పూలాలంకరణలతో ఊరేగింపు కార్యక్రమంతో తిరునాళ్ళగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దల సమక్షంలో కులమతాలకు అతీతంగాపెద్ద చిన్న తారతమ్యం లేకుండా పండుగను నిర్వహించారు.



## పవన్ ఆశయాల కోసం రక్తమే కాదు.. ప్రాణాలైన ఇస్తాం



**ఇందుకూరుపేట, ఆగష్టు 27, ప్రభాతవార్త** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా నెల్లూరు జిల్లా చిరంజీవి యువత పిలుపు మేరకు నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు గుడి హరికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గంలోని గంగపట్నం గ్రామంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 200మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అమ్మ హచరీ అధినేత దుర్గా శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిరెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం రక్తమే కాదు ప్రాణదానానికి కూడా సిద్దం, కొంత మంది రాజకీయ నాయకులు స్వలాభం కోసం పవన్ గురించి అతని ఫ్యాన్స్ గురించి చెడ్డగా ప్రచారం చేస్తున్నారు. కానీ అటువంటలి కుటీల రాజకీయాలను ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా తిప్పి కొడుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అభిమానులు అందరూ జనసైనికులుగా మారి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై, ఒకే తాటిపై నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం చప్పిడి శ్రీనివాసులురెడ్డి, మున్వర్, పవన్, అల్తాఫ్, ఇందుకూరు పేట మండలం జనసైనికులు పాల్గొన్నారు.

## జగనన్న కు చెబుదాం కు తప్పక హాజరు కావాలి

**వరికుంటపాడు, ఆగష్టు 27, ప్రభాతవార్త** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు తప్పక హాజరు కావాలనీ ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవి అన్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖలకు సంబంధించి స్పందన గ్రీవెన్స్ లో భాగంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందనీ కాబట్టి మండలస్థాయి అధికారులు తప్పక హాజరుకావాల న్నారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యాక్రమములో ప్రజలందరూ తమ తమ సమస్యలను అర్జీల రూపంలో తెలుపవచ్చానీ ,ఆ అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఎంపిడిఓచేవూరి.శ్రీదేవి అన్నారు.

## టీచర్ల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు ధోరణి వీడాలి




**ఆత్మకూరు, ఆగస్ట్27, ప్రభాతవార్త:** ప్రభుత్వ టీచర్ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్యలను పరిష్కరించాలని ఆదివారం ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో టీచర్లు ధర్నా నిర్వహించారు. ఇటీవల బదిలీ అయిన టీచర్లకు మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంపై ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలో వారి కార్యాలయం నుండి బిఎస్‌ఆర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి నినాదాలు చేశారు. ఈసందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, వివిధరకాల యాప్‌ల పేర్లతో టీచర్లను వేధింపులకు గురిచేయడాన్ని మానుకోవాలని, జిఒ నెంబర్117ను రద్దు చేయాలని ,తమను బదిలీ చేసి మూడు నెలలవుతున్నా జీతాలు ఇవ్వడపోవడంపై వ్యతిరేకత తెలుపుతూ వెంటనే జీతాలు విడుదల చేయాలని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా సబ్‌కమిటీ సభ్యులు మల్లిఖార్జునరెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంగయ్య వివిధమండలాలకు చెందిన ఉపాధ్యాయ నాయకులు మణికుమార్, రమణారెడ్డి, శివకుమార్, తిరుపతిరెడ్డి, అయ్యన్న, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ భూములు అమ్మకాలు చేయడం సరికాదు



**(కోవూరు , ఆగష్టు27 ప్రభాతవార్త :** కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన భూములను ఎట్టి పరిస్థితుల్లో అమ్మకం కానివ్వమని, అవసరమైతే వాటాదారులైన రైతులు , కార్మికులు, మిత్రపక్షాల సహకారంతో పోరాటం చేస్తామని టీడీపీ కోవూరు ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని షుగర్ ఫ్యాక్టరీని ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ షుగర్ ఫ్యాక్టరీ 48 శాతం రైతుల భగస్వామ్యంతో ఏర్పాటు చేయబడిందని, వీటిపై సమిష్టి హక్కులు ప్రభుత్వానికి, రైతులకు ఉన్నాయన్నారు. షుగర్ ఫ్యాక్టరీ భూములు అమ్ముకోవాలని ఏనాడు కూడా గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వానికి ఆలోచన లేదన్నారు. కానీ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఈ భూములను అమ్ముకుని రియల్ ఎస్టేట్ చేయాలని చూస్తుందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఈ భూములు అన్యాక్రాంతం కానివ్వమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ షుగర్ ఫ్యాక్టరీకి చెందిన భూములను ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగించాలన్నారు. లేనిపక్షంలో అఖిలపక్షంతో కలిసి భాగస్వామ్య రైతులను ఏకం చేసి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎంతో విలువైన ఈ భూములను ఈ ప్రభుత్వం చౌకగా కొట్టేయాలని భావిస్తుందని, ఎట్టి పరిస్థితిలో దానిని అన్యాక్రాంతం చేసేందుకు తాము సిద్ధంగా లేమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలన్నారు. టీడీపీ నాయకులు అశోక్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకటరమణమ్మ, శ్రీకర్‌రెడ్డి, సూబ్బానాయుడు, నాగేశ్వరరావు, రమేష్‌యాదవ్, టీడీపీ నాయకులు దాసరి మురళి, శ్రీధర్ నాయుడు, సుబ్బానాయుడు, బాల రవి, నాటకరాణి వెంకట్, మస్తానయ్య, మహేష్, సాధిక్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## అక్కరాజువారికండ్రిక భూములను పేదలకు పంపిణీచేయాలి



బిట్రగుంట, ఆగస్ట్27, ప్రభాతవార్తః బోగోలు మండలం అక్కరాజువారికండ్రికలో ఇనామ్, అటవీభూములుగ పేర్కొంటున్న వాటిపై సమగ్రవిచారణ జరిపి నిరుపేదలకు పంపిణీచేయాలని దళితసంఘర్షణసమితి జిల్లా అద్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్‌చేశారు. అక్కరాజువారికండ్రికలో గతనాలుగురోజులనుండి ఇనామ్, అటవి భూములు కోసం జరుగుతున్న నిరసన కార్యక్రమానికి ఆదివారం ఆయన మద్దతుతెలిపి వారితోకలసి దర్నాలో పాల్గొన్నారు. మండలంలో గతంలో పనిచేసిన తహసిల్‌దార్ల నిర్వాకంవల్లనే రికార్డులను తారుమారుచేసి భూవివాదాలకు ఆస్కారం కలిగిందన్నారు. సర్వేనంబర్ 542లో 3.50 ఎకరాలు గతంలో పనిచేసిన తహసిల్‌దార్ వారిబందువుల పేరుమీద పాస్‌బుక్‌లు తీసుకొని ప్రభుత్వభూమిని మిలటరీపేరుతో రియల్‌ఎస్టేట్‌వారికి 40లక్షలకు అమ్మేశారన్నారు. 544సర్వేనంబర్‌లో 35ఎకరాలుబిట్రగుంట పద్మావతి పేరుమీద అడంగ్, వన్‌బి మరోతహసిల్‌దార్ ఇవ్వగ దీనిపై జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదుచేసి ఆతహసిల్‌దార్‌పై విచారణజరిపి 2016సంవత్సరంలోబిట్రగుంట పోలీస్‌స్టేషన్‌లో కేసుకూడా నమోదయిందన్నారు. ప్రస్తుతం కోడూరు సుబాషిణి పేరుమీద 6ఎకరాలు రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికి 161 ఎకరాలను జె.సి.బిపెట్టి చదును చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో జరుగుతున్న ఈభూకుంబకోణాలపై లోకాయుక్త, హైకోర్టునుకూడా ఆశ్రయిస్తున్నామని పేర్కొన్నారు. తక్షణమేతహసిల్‌దార్ కార్యాలయం వెనుకవద్దనుండి అక్కరాజువారికండ్రిక వరకు జరుగుతున్న భూవివాదంపై విచారణ చేపట్టకపోతే జిల్లా వ్యాప్తంగ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈదర్నాలో పలువురు పేదలు దళితులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం



**(కోవూరు , ఆగష్టు27 ప్రభాతవార్త :** రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు అనేకమందికి విసుగు చెంది తమ పార్టీలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు మండలం, ముదివర్తి, వావిళ్ల గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 70 మంది ఆదివారం కోవూరు నియోజకవర్గ ఈడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరందరినీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తమ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. ముదివర్తి గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు లత, సంజీవయ్య, వెంకయ్య, శ్రీరామ్, వావిళ్ల గ్రామానికి చెందిన పలువురు పార్టీలో చేరారు. టీడీపీ నాయకులు కృష్ణచైతన్య, మల్లారెడ్డి, వీరేంద్ర, అమరేంద్రరెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వరలక్ష్మి వ్రతం అని పిలిచి పార్టీ కండువా కప్పారు



**(కోవూరు , ఆగష్టు27 ప్రభాతవార్త :** వరలక్ష్మి వ్రతం సందర్భంగా పిలిపించుకుని వైసీపీ వార్డు మెంబర్ అయిన తనను టీడీపీ కండువా కప్పి మోసం చేశారని విడవలూరు మండలం చౌకచర్ల పంచాయతీ 4వ వార్డు మెండర్ ఏ. విజయలక్ష్మి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఊపిరి ఉన్నంతవరకు వైసీపీలో కొనసాగుతామని , మమ్మల్ని ఈ విధంగా మోసం చేయడం టీడీపీ నాయకులకు ఎంతవరకు సబబన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి విజయలక్ష్మికి వారితో పాటు యానాదయ్య, వినీత్, నరసింహ, తదితరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గౌరవాధ్యక్షుడు నవీన్‌కుమార్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్‌రెడ్డి, సర్పంచ్ విజయకుమార్, మురళీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



(కోవూరు , ఆగస్టు27 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న గంగమ్మ తల్లి దేవస్థానంలో శ్రావణమాస ఆది వారం సందర్భంగా అమ్మవారికి ప్రాత:కాలమునే ఆ దివారం ఆలయ రుత్వికులు అభిషేక పూజలను సాంప్ర దాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్ర మాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా వి. శ్రీనివాసులు-ధనలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఆలయ నిర్వాహకులు రమేష్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్ధులపట్న తల్లిదండ్రులు మరింత భాద్యత తీసుకోవాలి



కావలి, రూరల్, ఆగస్ట్27, ప్రభాతవార్తః విద్యార్ధులపట్ల వారి తల్లిదండ్రులు మరింత భాద్యతతీసుకొని ప్రత్యేకశ్రద్ధ చూపాలని అసిస్టెంట్ బి.సి ఎల్ఫేర్ అదికారి కె.సుధాకర్ అన్నారు. కావలి ప్రభుత్వ బి.సి బాలుర వసతిగృహం 1లో ఆదివారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన ఆయన మాటాడారు. పిల్లలపట్ల తల్లిదండ్రు మరింత భాద్యత తీసుకోవాలని ప్రతినెలలో ఏదోఒక అదివారంనాడు తప్పనిసరిగ వసతిగృహానికి వచ్చి వారి సమస్యలు తెలుసుకొనివసతిగృహ సంక్షేమ అదికారులతో మాట్లాడాలని చదువులను పరిశీలించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వం మంచి ఆహారవసతులు కల్పిస్తుందని విద్యార్థులకు అమ్మవడివిద్యాదీవెన, విదేశీ విద్యాదీవెన వంటి పదకాలను వినియోగించుకోవాలని అందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. మంచి చదువులు చదివి శాస్త్రవేత్తలుగాఎదగాలని నేడు చంద్రయానం సక్సస్‌చేసి భారతదేశాన్ని ప్రపంచంలో నంబర్1గ చేసిన శాస్త్రవేత్తల కృషిని అందరికి తెలియజేశారు. మహనీయులు ప్రతిభనుస్పూర్తిగాతీసుకొని చదువులలో రాణించాలని తెలిపారు. వసతిగృహ సంక్షేమాదికారి ఎ సాల్మన్‌రాజప్రియ మాట్లాడుతు తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్దతీసుకొని వసతిగృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతుల న్నింటిని తల్లిదండ్రలుకు సవివరంగ వివరించారు. తల్లిదండ్రలుకు భోజనవసతి కల్పించారు. ఈకార్యక్రమంలో విశ్వోదయ పాఠశాల ఉపాద్యాయులు బ్రహ్మానందరెడ్డి, మార్కస్, ట్యూటర్ శ్రీకాంత్, సమసంక్షేమాదికారులు ఎం.రవికుమారు, జయరామయ్య, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కావలి 15వవార్డులో ఓటర్‌చేతన్ మహాబియాన్



కావలి, రూరల్, ఆగస్ట్27, ప్రభాతవార్తః భారతీయజనతాపార్టీ పిలుపుమేరకు రాష్ట్ర అద్యక్షురాలు పురందరేశ్వరి ఆదేశానుసారం కావలి ముసునూరు 15వవార్డునందుబి.జె.పి కావలిపట్టన అద్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం అద్యక్షతన ఆదివారం ఓటర్‌చేతన్ మహాబియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగ బ్రహ్మానందం మాట్లాడుతు ఈకార్యక్రమ ముఖ్యఉద్దేశ్యం ఓటర్ లిస్ట్‌లో జరిగిన అవకతవకలను గుర్తించి వాటిని సరిచేసే ప్రక్రియలో భాగస్వామ్య అవడం అనితెలిపారుకొత్త ఓటర్లను గుర్తించి వారిని ఓటరుగ నమోదు చేయించి వారికి ఓటుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఓటర్‌చేతన్ మహాబియాన్ కార్యక్రమం గురించిప్రతి బి.జె.పి కార్యకర్తకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సచివాలయ పరిదిలో బాజాప నాయకులు ఎలాపనిచేయాలి, కొత్త ఓటర్లను గుర్తించడం మరణించిన వారి ఓటర్లను తొలగించ డం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగ ముసునూరు ప్రాంతానికి చెందిన దేవళ్ల రాకేష్ వారిమిత్రబృందం పార్టీలో చేరారన్నారు. పార్టీలో చేరినవారికి సముచిత స్తానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టన ఉపాద్యక్షులు కోడూరు మురళీకృష్ణ, కిసాన్‌మోర్చా ప్రధానకార్యదర్శి ముంగమూరు వెంకటవెంక ట్‌రెడ్డి, బిజెవైఎం ప్రదానకార్యదర్శి కూరాకుల సవింద్ర, మహిళామోర్చా పట్టణ అద్యక్షురాలు కామినేని ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చంద్రయానం సక్సస్‌చేసి భారతదేశాన్ని ప్రపంచంలో నంబర్1గా నిలిపిన శాస్త్రవేత్తల కృషిని విద్యార్ధులకు వివరించారు.

## గుంతల మయంగా మాముడూరు రహదారి



చేజర్ల, ఆగస్ట్27, ప్రభాతవార్త: చేజర్ల మండలం లోని ఓబులాయపల్లి-మాముడూరు గ్రామానికి వెళే ఏళ ఆర్‌అండ్‌బి రహదారి అధ్వాన్నంగా గుంతల మయంగా ఉండడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈరహదారి సుమారు 4కిలోమీటర్లు అడుగడుగునా గుంతలమయంగా ఉండడంతో టూవీలర్స్, ఫోర్‌వీలర్స్ ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి సమయాల్లో రహదారిపై ప్రయాణం చేయాలంటే గుంతలు కనిపించకపోవడంతో టూవీలర్స్, వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## చేజర్లలో అధ్వాన్నంగా పారిశుధ్యం



చేజర్ల, ఆగస్ట్27, ప్రభాతవార్త: మండలంలోని చేజర్ల పంచాయతీలోని గిరిజన కాలనీలో మురుగు కాలువలు లేకపోవడంతో మురుగునీరు కాలనీలో ప్రనవహిస్తుండడంతో అధ్వాన్నంగా పారిశుధ్యం ఉందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మురుగునీరు కాలనీలో ప్రవహిస్తుండడంతో దోమలు వ్యాప్తి చెంది కాలనీవాసులకు అంటువ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. వర్షాకాలం ప్రారంభం అయితే వర్షపునీటితో మురుగునీరు కలిసి రోడ్లపై కాలనీలో ప్రనవహిస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. అధ్వాన్నంగా పారిశుధ్యం ఉండడం పై తీవ్ర ఇబ్బంది ఎదుర్కొం టున్నామని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇక నైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి గిరి జన కాలనీకి డ్రైన్లు ఏర్పాటు చేసి పారిశుధ్యంపై ప్ర త్యేక శ్రద్ధ వహించాలని కాలనీవాసులు కోరు తున్నారు.

# గందం ప్రసన్నను సత్కరించిన సంయుక్త సేవాసంస్త



కావలి, రూరల్, ఆగస్ట్27, ప్రభాతవార్తః సంయక్త సేవాసంస్త ఉపాద్యక్షులు నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు, కావలి మాజీ సీనియర్ కౌన్సిలర్‌గందం ప్రసన్నాంజనేయులకు నెల్లూరు జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగ నియమించిన సందర్బంగ ఆదివారం కావలి వెంగల్‌రావునగర్‌లోని సంయుక్తసేవాసంస్త కార్యాలయంలో ఆయనను పూలమాలలతో దుశ్శాలువాలతో ఘనంగ సత్కరించారు, ఈసందర్బంగ పాల్గొన్నవారు మాట్లాడుతు గందం ప్రసన్నాంజనేయులు వై.సి.పి కార్యదర్శిగ నియమించడం ఎంతో సంతోషదాయకమని ఆయనకు అవకాశం కల్పించిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈయన కావలి మరియు పరిసరప్రాంతాలలో రెడ్‌క్రాస్, సంయుక్త సేవాసంస్తల ద్వారా అనేక రకాల సేవలను కొనసాగించడం గొప్పవిశేషమని తెలియజేశారు. కరోనా సమయంలో ప్రసన్న చేసిన సేవలు అమోగమని అన్నారు. తన రక్తంతో ఎంతోమంది ప్రాణాలను కాపాడిన వ్యక్తికావడం ఆనందంఅన్నారు. భవిష్యత్‌తో మరెన్నో ఉన్నతపదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సమస్త సభ్యులు బుర్ల రఘుకుమార్‌రెడ్డి, ఎం.వి.ఎస్ ప్రసాద్‌రావువివిద స్వశ్చంద సంస్తల గౌరవాద్యక్షులు షేక్ ఖాదర్‌బాష, సంస్త వ్యవస్తాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహర్ష గ్రూప్-2 అవగాహన సదస్సుకు విశేష స్పందన



**నెల్లూరు,ఆగస్టు26 ప్రభాతవార్త-విద్య** గ్రూప్-2 కు సిద్దమౌతున్న అభ్యర్థులకు ఆదివారం నగరంలోని స్థానిక రెడ్‌క్రాస్ ఎదురుగా ఉన్న శ్రీహర్ష కోచింగ్ సెంటర్‌లో నిర్వహించచన అవగాహన సదస్సుకు అభ్యర్ధుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సదస్సులో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావు పాల్గొని విద్యార్ధులతో మాట్లాడారు. కొద్ది రోజులు ఏకాగ్రతగా కష్టపడి చదవితే జీవితం మొత్తం సంతోషంగా ఉండవచ్చుని, విద్యార్ధులు క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నత శికరాలకు చేరుతారని పేర్కొన్నారు. అలాగే ఎపిపిఎస్పీ గ్రూప్-2లో అనేక మార్పులు చేసిందని వీటి గురించి ఆందోళణ చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం విద్యార్ధులకు సబ్జెక్టుపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రొఫెసర్ నలిని మాట్లాడుతు నూతన సిలబస్, సోషియాలజీ ఏవిధంగా ప్రిపేర్ అవ్వాలి అనే అశం పై వివిరించి విద్యార్ధులు అడిగిన పలు పశ్నలకు సమాధానాలు ఇచ్చారు. శ్రీహర్ష కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎం. హరిబాబు మాట్లాడుతు తాము నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన రావటం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ సదస్సులో ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావు ముఖ్యఅతిధిగా పాల్గొటం గర్వకారణమన్నారు. రేపటి నుండి గ్రూప్-2కు సిద్దమైయ్యే అభ్యర్ధులకు నూతన బ్యాచ్ ప్రారంబం కానుందని తెలిపారు. అలాగే ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్ధులు అందరికి ఆంధ్రుల చరిత్ర, ఆర్ధిక స్దితిగతులపై ఉచితబుక్‌లెట్‌ను అందించటం జరిగిందన్నారు. గ్రాప్-2 కు సంభందించి అతి త్వరలోనే ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**అనుమసముద్రంపేట, ఆగస్ట్ 27, ప్రభాతవార్త:** మండలంలోని పందిపాడు గ్రామంలో అల్లంపాటి కొండారెడ్డి కుమారుడు అల్లంపాటి మదన్‌మోహన్‌రెడ్డి నలుగు కార్యక్రమానికి ఆదివారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వరుడిని ఆశీర్వదించారు. మండ లాధ్యక్షురాలు పద్మజారెడ్డి, సర్పంచ్ షేక్ తాజున్నీసా జిలానీబాషా, మండల జెసిఎస్ కన్వీనర్ రమేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, వైసిపి నాయకుడు షేక్ జిలానీబాషా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డిని కలిసిన పలువురు ప్రముఖులు



**నెల్లూరు సిటీ, ఆగష్టు 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో మాజీ డీసీసీబీ చైర్మన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరి ధనుంజయ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం రూరల్ నియోజకవర్గ పరిస్థితులపై చర్చించారు. అదే విధంగా డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## రైతు నాయకులు వెంకట సుబ్బారెడ్డికి మంత్రి కాకాణి నివాళి




**తోటపల్లిగూడూరు, ఆగష్టు 27, ప్రభాతవార్త** మండలంలోకి కొత్త కోడూరు గ్రామ రైతు నాయకులు వైకాపా నేత కోడూరు ఉప సర్పంచ్ కావల్‌రెడ్డి రంగారెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి మృతదేహానికి ఆదివారం పలువురు ప్రముఖులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. వీరిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు వైకాపా నేతలు చిల్లకూరు సుధీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు తలమంచి సురేంద్రబాబు, కావల్‌రెడ్డి రవీంద్రారెడ్డి, దువ్వూరు సురేంద్రనాథ్‌రెడ్డి, కోడూరు దిలీప్‌రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులరెడ్డి, మహాలక్ష్మీపురం శ్రీనివాసులురెడ్డి, మారంరెడ్డి చిన్న బుజ్జిరెడ్డి, ఆకుల మధు, తిరువళ్ళూరు ఈశ్వరయ్య, స్థానిక నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు



**(కోవూరు , ఆగస్టు27 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగకపోతే అటువంటి వారిపై చర్యలు తప్పవని ఎస్సై రంగనాథ్ గౌడ్ హెచ్చరించారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాల మూలంగా ఇటువంటి ముద్ర పడిన వారు తమ తీరును మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు.

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో మన ఎమ్మార్పీయస్ నేతల భేటీ



**నెల్లూరుటౌన్, ఆగష్టు 27, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో మన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మన ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో తయారు చేసిన కరపత్రాలను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లాల సునీత, కాకులూరి శ్రీనివాసులు, సిద్ధవరపు పెంచలయ్య, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ కాకులూరి శీనయ్య, మున్నా, కటారి శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం

నెల్లూరు ఆగస్టు 27, ప్రభాతవార్త-వైద్యం మహిళలు అభివృద్ధిలోకి రావాలంటే ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అవుతుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ నియోజకవర్గంలోని 17వ డివిజను వడ్డిపాళెంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు 18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధితో నెలకు రూ.1500 వందలు, తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్క బిడ్డకి ఏడాదికి చదువుకునేందుకు రూ.15వేలు, దీపం పధకంతో ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు బస్సు ప్రయాణం ఉచితంగా అధికారంలోకి రాగానే అమలు చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి దత్తాత్రేయ, జి శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, పి అజయ్, వి వెంకటేశ్వర్లు, కే సునీల్, బి గిరిధర్, జితేంద్ర, ఎన్ బుజ్జమ్మ, పద్మజ, నాగరాజు, వి బాబు, సుమన్, వెంకటరమణ, ఆర్ ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో జనసేన ఆత్మీయసమావేశం



నెల్లూరు,ఆగస్టు26 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక 24వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పాల్గొని మాట్లాడారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సైనికుల్లా పోరాటి పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను అర్ధం అయ్యేలా చేయ్యాలన్నారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని హామీ ఇచ్చారు. అనంతరం 24వ డివిజన్ ఇన్‌చార్జ్ సౌమ్య మాట్లాడుతు పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉండే తనకు డివిజన్ ఇన్‌చార్జ్‌గా ఎంపిక చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ ఎంపికకు కృషిచేసిన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం నగర అధ్యక్షులను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి కంతర్, డివిజన్ ఇన్‌చార్జ్‌లు రేవంత్,షఫీ, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రచార బస్సు యాత్రను జయప్రదం చేయండి




**ఇందుకూరుపేట, ఆగష్టు 27, ప్రభాతవార్త** సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు ఎస్కే షాన్వాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఇందుకూరుపేటలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసిన అనంతరం వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా 29వ తేదీ మంగళవారం నెల్లూరులో ప్రచార బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధోరణి అన్యాయంగా ఉందని రానున్న రోజుల్లో ప్రజల మనుగడ కష్టమవుతుందని అన్నారు. ఇకనైనా ప్రజలు మేల్కొని ప్రభుత్వాన్ని నిలదీయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యునికి మేకపాటి సన్మానం



వింజమూరు,ఆగస్ట్27,ప్రభాతవార్త: వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా వింజమూరు మండలం శంఖవరంకు చెందిన లెక్కల సుధాకర్‌రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికకావడం తెలిసిందే. కాగా ఆదివారం దుత్తలూరు వైసిపి కార్యాలయంలో వైసిపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సుధాకర్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి పార్టీ అభివృద్ధికి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. గతంలో బూత్‌కన్వీనర్‌గా ఉన్న అనుభవాన్ని జోడించి ప్రస్తుత పరిస్థితులను అంచనా వేసుకొని పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నీలం సంజీవరెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, రొడ్డా కొండయ్య, మద్దూరు చంద్రశేఖర్‌రెడ్డి, కాటం రమణారెడ్డి, లింగాలదిన్నె శేఖర్‌రెడ్డి, లెక్కల వెంకటనారాయణరెడ్డి, గోతం హజరత్ యాదవ్, చీమల బలరామిరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, షేక్ జిలానీబాషా, సి.హెచ్.శ్రీనివాసులురెడ్డి, ఉంటా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.


## మన ఎమ్మార్పీఎస్ కొమరపూడి గ్రామకమిటి ఏకగ్రీవ ఎన్నిక



**నెల్లూరుటౌన్,ఆగస్ట్27,ప్రభాతవార్త:** నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి గ్రామ మన ఎమ్మార్పీఎస్ కమిటీని ఆదివారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మన రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు రాష్ట్ర మహిళాధ్యక్షురాలు పల్లాల సునీత సంయుక్తంగా ప్రకటించారు.తమ సూచనలమేరకు నెల్లూరుజిల్లా అధ్యక్షులు కాకులూరి శ్రీనివాస మాదిగ ఆద్వర్యంలో ఈకమిటీని నియమించినట్లు వారు పేర్కొన్నారు.గ్రామ కమిటీతోపాటు జిల్లా ప్రధానకార్యదర్శిగ కాకి మనోహర్‌మాదిగ,రూరల్‌మండల గౌరవ అధ్యక్షులుగ ఎస్.హరిబాబుమాదిగలను ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగిందన్నారు.కొమ్మరపూడిగ్రామ అద్యక్షుడిగ వి శివమాదిగ,ఉపాద్యక్షులుగ టి నరశింహులమాదిగ,గ్రామ యూత్ అద్యక్షుడిగ ఎస్ నవీన్‌మాదిగ,ఉపాద్యక్షుగ కె మనోజ్‌మాదిగ,ప్రధానకార్య దర్శిగ పి పెంచలయ్యమాదిగ,యూత్ ప్రధానకార్యదర్శిగ వి అనీల్‌మాదిగ,యూత్‌కార్యదర్శిగ పి నవీన్,ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాద్యక్షుడిగ పి సింహాద్రిమాదిగ,నెల్లూరు రూరల్‌మండల అధ్యక్షుడిగ ఎస్ అనీల్‌కుమార్‌మాదిగలను ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగినట్లు వారు ప్రకటించారు.అలాగే గ్రామ మహిళాద్యక్షు రాలిగా సిద్దవరపు హజరత్తమ్మ,గౌరవఅద్యక్షురాలిగ ఎస్ పద్మమ్మ,ప్రధానకార్యదర్శిగ టి సంపూర్ణమ్మ,ఉపకార్యదర్శిగ జి సుబరత్తమ్మ,ఉపాధ్యక్షులుగ ఎస్ ఉమ లను ఏకగ్రీవ ఎన్నికజరిగిందని వారు ప్రకటించారు.ఈకార్యక్రమంలో నాయకుల ఎస్ పెంచలయ్య,కె శీనయ్య,పి వెంకటేశ్వర్లు,టి ఏడుకొండలు,టి పృధ్వి,ఎం సు నీల్‌కుమార్,జి చిన్నయ్య,పి తులసి,డి ప్రమీల,కె శ్యామల,కె రవీంద్ర,తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ వేమిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పల్లిపాడు గ్రామస్తులు



**నెల్లూరు సిటీ, ఆగష్టు 27, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో పలువురు పల్లిపాడు గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రెండో సారి పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లిపాడు గ్రామ మాజీ సర్పంచ్ జయరామయ్య మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఎంపీ నిధుల ద్వారా గ్రామంలో సీసీ రోడ్లు, మంచినీటి వసతి, రహదారులు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సుమన్‌రెడ్డి, ఎంపీటీసీ నరసింహం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిజి సీటు సాధించిన వైద్య విద్యార్థినికి సత్కారం



**బిట్రగుంట, ఆగస్ట్ 27, ప్రభాతవార్త:** డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌యూనివర్సిటి ఇటీవల నిర్వహించిన పిజి వైద్యకోర్సు పరీక్షలో సీటు సంపాదించిన బిట్రగుంట వాకర్సు అసో సియేషన్ గౌరవాధ్యక్షుడు ఏకె సుందర్ రాజు కుమార్తె డాక్టర్ బ్యూలను ఆదివారం వాకర్స్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగ సత్కరిం చారు .బిట్రగుంట నుండి మొదటిసారిగ కాన్పులు,గర్బకోశ వ్యాధులకు సంబందించి వైద్యకోర్సులో శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజిలో మంచిర్యాంకులో సీటు సంపాదంచడంపట్ల పలువురు ప్రశంశించారు అందరు డాక్టర్ బ్యూలని ఆదర్శంగ తీసుకొని ఈప్రాంతానికి మంచి పేరుతేవాలని ఆక్షాంక్షించారు.సీటు సాదించిన విద్యార్ధిని మాట్లాడుతు తన తల్లి,దండ్రులుఉపాద్యాయుల ప్రోత్సాహంతోనే సీటు సాదించడం జరిగిందన్నారు.ఈసన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాదికారి డాక్టర్ చంద్రశేఖర్,వాకర్స్ అసోసియేష్ అద్యక్షుడు ఆర్ శశికుమార్,జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాద్యాయుడు గంగాదర్,వాకర్స్ అసోసియేషన సభ్యులు గుత్తి ప్రభాకర్,ఎన్ సత్య న్నారాయణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## విక్రమసింహపురి యూనివర్సిటీ ఫలితాల విడుదలలో శివసాయి కళాశాల విద్యార్థులు ప్రభంజనం



**కలువాయి, ఆగష్టు 27, ప్రభాతవార్త** విక్రమసింహపురి యూని వర్సిటీ విడుదల చేసిన డిగ్రీ వీవా సెమిష్టర్ ఫలితాల్లో శ్రీశివ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండల స్థాయిలో 9.60 పాయింట్లతో ఏ పుష్ప ప్రధమ స్థానం, 9.49 పాయింట్లతో టి.శ్రావ్య ద్వితీయ స్థానం, 9.41 పాయింట్లతో బి.శివదీప్తి తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినులను అభినందించారు. వీరితో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు.

## పేదవారికి సేవ చేయడమే ఫౌండేషన్ లక్ష్యం




**నెల్లూరు టౌన్,ఆగష్టు 27, ప్రభాతవార్త:** పేదవారికి సేవ చేయడమే తమ ఫౌండేషన్ లక్ష్యం అని అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ అప్పల రాజ్ కుమార్ పేర్కొన్నారు. అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా అదివారం నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్‌లోని స్థానిక యూత్ అధ్యర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలు ఉన్న చోటికి వెళ్ళి సేవా కార్యక్రమాలు చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని అన్నారు.